క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు


జీ. సతీష్, కురవి


ఎం. సురేష్, నర్సింహులపేట


బీ.సతీష్, మరిపెడ

కురవి/నర్సింహులపేట/మరిపెడ: కురవి ఎస్సైగా గండ్రాతి సతీష్, నర్సింహులపేట ఎస్సైగా ఎం.సురేష్, మరిపెడ ఎస్సైగా బొల గాని సతీష్ బుధవారం ఆయా పోలీస్ స్టేషన్లలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.

డీఎంహెచ్ఓను కలిసిన వైద్యులు

నెహ్రూసెంటర్: డీఎంహెచ్ఓ మురళీధర్‌ను పల్లె దవాఖాన అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీకాంత్ పోరండ్ల, ఉపాధ్యక్షుడు డాక్టర్ నవీన్, డాక్టర్ వాణి, కోశాధికారి డాక్టర్ షఫీ మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

ఆయుర్వేదంతో ఆరోగ్యం పదిలం

దంతాలపల్లి: ఆయుర్వేదంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆయుర్వేద ఆస్పత్రి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలో బుధవారం పెద్దము ప్పారం గ్రామ ఆయుర్వేద ఆస్పత్రి ఆధ్వర్యం లో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు విజయేందర్, రమేష్, వాణి, ఏఎన్ఎం సుమతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు



గార్ల: మండలంలోని బుద్దారం గ్రామం నుంచి గార్ల, డోర్నకల్ వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో, గ్రామస్తుడు రావూరి వెంక ట్రామయ్య తన సొంత ఖర్చుతో రహదారి నిర్మించి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఇటీ వల కురిసిన భారీ వర్షాలకు బీటీ రహదారి పూర్తిగా దెబ్బతిని మట్టి రహదారిగా మారింది. కుమారుడు కిశోర్ కలిసి సొంత ఖర్చులతో టిప్పర్ల ద్వారా మిక్సింగ్ కంకర తెప్పించి రహ దారికి మరమ్మతులు చేయించారు. వీరిని గ్రామస్తులు అభినందించారు.

వైద్యశిబిరం



గూడూరు: ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని సీఎస్ఐ కరీంనగర్ అధ్యక్ష మండల మినిస్ట్రి యల్ కన్వీనర్ రెవ ఇ పాల్, వరంగల్ గ్రూప్ చైర్ పర్సన్ రెవ సుప్రియ సర్వేష్ అన్నారు. మండలంలోని మర్రిమిట్ట గ్రామంలోని మత్తయి దేవాలయంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వరం గల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్‌గౌడ్, రెవ ఇ సహోదర్, రెవ సంపత్, డికెన్ దీపక్, పుష్ప రాజ్, పాస్టోరేట్ సెక్రటరీ సురేష్, మెడికల్ బోర్డ్ కన్వీనర్ షీలా జేమ్స్ పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ బృందం



మహబూబాబాద్: హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ అధ్యక్షుడు జిష్ణుదేవ్ వర్మ పరిచయ కార్యక్రమంలో భాగంగా బుధవారం మానుకోట జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వర ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావుల రవిచందర్‌రెడ్డి పాల్గొని జిల్లాకు సంబంధించిన కార్యక్రమాల వివరాలను, ఫొటోలు గవర్నర్‌కు అందజేశారు.

సీఎంను కలిసిన ఎంపీ



మహబూబాబాద్ రూరల్: విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం మహ బూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

ఊరూరా ముత్యాలమ్మకు బోనాలు


పెద్దవంగర: బోనాలతో వెళ్తున్న మహిళలు


కురవి: అయ్యగారిపల్లిలో పోతరాజు విన్యాసం


మానుకోట ముత్యాలమ్మ ఆలయంలో...

జిల్లా వ్యాప్తంగా బుధవారం ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. ఆయా గ్రామాల్లో పుర వీధుల గుండా డప్పువాయిద్యాల మధ్య అమ్మ వారికి బోనాలు, నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. మరిపెడలో డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.
\- సాక్షి నెట్‌వర్క్


మరిపెడ రూరల్: వీరారంలో బోనాలతో వెళ్తున్న మహిళలు


నర్సింహులపేట: పడమటిగూడెంలో బోనాలతో వెళ్తున్న మహిళలు


చిన్నగూడూరు: బోనాలతో వెళ్తున్న మహిళలు


నెల్లికుదురు: రాజులకొత్తపల్లిలో..


గార్ల: వేడుకల్లో పాల్గొన్న కుమ్మరి సంఘం పెద్దలు

ప్రజాపాలనతో ప్రజలకు మేలు

మహబూబాబాద్ రూరల్: సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనతో ప్రజలందరికీ మేలు జరిగే విధంగా సంక్షేమ పథ కాలను అమలుచేస్తుందని ఎమ్మెల్యే భూక్య ముర ళీనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కల్యా ణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, పోతు


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

రాజు రాజు, భూక్య రవి, బండి వెంకన్న, భట్టు దేవ్ సింగ్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

మహబూబాబాద్: మున్సిపాలిటీ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో అనంతారం రోడ్డులో మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.5లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను బుధ వారం చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాండు రంగయ్య, శరత్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

డోర్నకల్: కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని యూటీ ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బండి నర్సింహారావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెం కటేశ్వర్లు, జి.వివేక్, శివకుమార్ పాల్గొన్నారు.

కమిటీ హాల్‌ను అప్పగించండి

మరిపెడ: ఎస్సీల కోసం నిర్మించిన కమిటీ హాలును అప్పగించాలని స్థానిక ఎస్సీ కాలనీవాసులు డిమాండ్ చేశారు. బుధవారం 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును ఇప్పటి వరకు అప్పగించలేదన్నారు. అనంతరం మున్సిపా లిటీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకన్న, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలి


మాట్లాడుతున్న ఎల్లయ్య

నెహ్రూసెంటర్: కాలయాపన చేయకుండా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య అన్నారు. సంఘం జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం సంఘ కార్యాలయం లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణ అంశం రాష్ట్రాల పరిధిలో చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ ప్రక్రియను చేపట్టాలని కోరారు. అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే తెలంగాణలో వర్గీకరణ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమా వేశంలో నాయకులు శ్రీను, రాధా, సుధా, ఎలేందర్, భాస్కర్, సతీష్, కన్నయ్య, విశ్వనాధం, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రానికి చెందిన ట్రాక్టర్స్ ఓనర్స్, డ్రైవర్స్, కార్మికులు 50 మంది ఏఐటీయూ సీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథిరెడ్డి ఆధ్వర్యం లో బుధవారం ఏఐటీయూసీలో చేరారు. సంఘం లో చేరిన కార్మికులకు కండువాలు కప్పి ఆహ్వానిం చారు. ఈసందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లా డుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుం దన్నారు. వందేళ్ల పోరాట చరిత్ర కలిగిన సంఘంలో కార్మికులు చేరడం సంతోషకరమన్నారు. కార్యక్ర మంలో రేషపల్లి నవీన్, పెరుగు కుమార్, మిర్యాల



మాట్లాడుతున్న అజయ్‌సారథిరెడ్డి

మల్లికార్జున్, నరసింహా, శివకృష్ణ, సతీష్, గౌతమ్, ఉప్పలయ్య, సుధాకర్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, బెల్టుల పంపిణీ


షూ పంపిణీ చేస్తున్న సుంకర గోపయ్య

డోర్నకల్: మండలంలోని చిలుకోడు జెడ్పీహెచ్ ఎస్‌లో పాఠశాలలో గతంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన సుంకరి గోపయ్యతోపాటు ప్రస్తుతం ఇదే పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఆయన కుమారుడు సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు షూ, బెల్టులు, టైలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠ శాలల అభివృద్ధి, విద్యార్థులకు వసతుల సమకూర్చ డంలో సమాజ భాగస్వామ్యం అవసరం అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.వీరభద్రరావు, ఉపా ధ్యాయులు పద్మ, రమేష్, అజీజ్, రమేష్, అరుణ, రాము పాల్గొన్నారు. మన్నెగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం విత్తనాల సుధాకర్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు షూ, బెల్టు, టైలు పంపిణీ చేశారు.

ఏజెన్సీ మండలాలకు సాగునీరు అందించాలి

గార్ల: సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఇల్లెందు నియోజక వర్గంలోని ఏజెన్సీ మండలాలకు సాగునీటిని అం దించాలని న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడారు. ప్రాజెక్ట్ ప్రణాళిక లో ఉన్న ప్రకారం రోళ్లపాడు చెరువును రిజర్వాయర్ గా చేసి సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను మళ్లించి ఏజెన్సీ మండలాలైన బయ్యారం, టేకులపల్లి, గార్ల మండ లాలకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్ట్ డిజైన్ మార్చాలని డిమాండ్ చేశారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించేందుకు భద్రా ద్రి కొత్తగూడెం జిల్లాకు వస్తున్న తరుణంలో ఈ ప్రాంత రైతాంగం సీఎంను నిలదీసేందుకు వంద


మాట్లాడుతున్న మధు

లాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్ర కోశాధికారి నందగిరి భద్రయ్య, జిల్లా అధ్యక్షుడు జడ సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, పాల్గొన్నారు.

సొంత భవనాలు నిర్మించాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలోని వివిధ గురుకు లాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బంందు లు పడుతున్నారని వెంటనే సొంత భవనాలు నిర్మిం చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర గురుకులంను ఎస్ఎఫ్ఐ విద్యార్థులు బుధవారం సందర్శించారు.

విజయవంతం చేయాలి

కురవి/బయ్యారం: ఈనెల 18వ తేదీన జిల్లా కేం ద్రంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని సేవాలాల్ సేన డోర్నకల్ నియోజకవర్గ నాయకుడు భూక్య నరేష్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నేరడ శివారు బాల్యతండాలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. సుక్య నాయక్, రాందాస్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం

కేసముద్రం: బంగ్లాదేశ్‌లోని హిందువులపై జరుగు తున్న దాడులను నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేశారు. అనంతరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో నాయకులు నరసింహా రెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆభరణాలు, రూ.2లక్షల నగదు చోరీ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఒకరి ఇంట్లో 3 తులాల బం గారు, 30 తులాల వెండి ఆభరణాలు, రూ.2లక్షల నగదు అపహరణకు గురైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో నివాసం ఉండే ఆంగోత్ రాజేందర్ మంగళవారం సాయంత్రం స్వగ్రామమైన ఉత్తరతండాకు వెళ్లాడు. బుధవారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి తలుపు తాళం పగుల గొట్టి ఉండటంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో గల 3తులాల బంగారు, 30 తులాల వెండి ఆభరణాలు, రూ.2లక్షలు చోరీకి గురైనట్లు గుర్తించాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, ఎస్సై బి.విజయ్ కుమార్, ఫింగర్ ప్రింట్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

తొర్రూరు: అక్రమంగా ఓ ఇంట్లో నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని స్థానిక పోలీసు లు పట్టుకున్నారు. అదనపు ఎస్సై రాంజీనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన వ్యాపారి మాశెట్టి కిష్టయ్య గ్రామాల్లో రేషన్ బియ్యం ఏంచి విక్రయాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నాడు. పట్టణంలోని అశ్విని థియే టర్ సమీపంలోని ఓ ఇంట్లో రేషన్ బియ్యం నిల్వ చేసిన సమాచారం స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు అందడంతో స్థానిక పోలీసుల సహకారంతో బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. 65బస్తాల్లో నిల్వ చేసిన 30 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసామని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్‌లో ఫ్లెక్సీల లొల్లి..

నర్సింహులపేట: మండల కేం ద్రంలో ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా బుధ వారం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వల్ల కాంగ్రెస్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి గొడవప డ్డారు. ఫ్లెక్సీలో పార్టీ సీనియర్ల ఫొటోలు లేవని, కొత్తవారికి ప్రాధాన్యం ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి బహిరంగంగా గొడ వకు దిగారు. ఈక్రమంలో రెడ్డి సామాజిక వర్గం, బీసీ సామాజిక వర్గాల మధ్య విబేధాలు బయటపడ్డాయి. కాగా గొడవ జరుగుతుండగానే ఒక వర్గానికి చెందిన వారు ఫ్లెక్సీని చించేసి కిం ద పడేసి తొక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు.


ఫ్లెక్సీని కింద పడేసిన ఒకవర్గానికి చెందిన నాయకులు

తూనిక యంత్రాలకు సీలు లేకుంటే చర్యలు

తొర్రూరు: తూనిక యంత్రా లకు సీళ్లు తప్పనిసరిగా ఉండా లని లేని వాటిని వినియోగించి పట్టుబడితే చర్యలు తీసుకుం టామని జిల్లా తూనికలు, కొల తల శాఖ అధికారి విజయ్‌కు మార్ తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎరువుల దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాల్లో తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేపట్టారు. వినియో గదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ వింజమూరి సుధాకర్‌తో కలిసి తనిఖీలు చేపట్టి నిబంధనలు అతిక్రమించిన ముగ్గురిపై కేసు నమోదు చేశారు. వారికి రూ.43వేల జరిమానా విధించారు.


తనిఖీ చేస్తున్న అధికారి విజయ్‌కుమార్



అటెన్షన్ ప్లీజ్

నల్లా చుట్టూ మురుగునీరు..!



మండలంలోని ఫకీరాతండాలో తాగునీటిని సరఫరా చేసే నల్లా చుట్టూ మురుగునీరు చేరడం తో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నల్లా నుంచి వచ్చే నీటితోపాటు వర్షపు నీరు నల్లా చుట్టూ చేరడంతో దోమలు వ్యాపిస్తున్నాయి. వెంటనే మురుగునీరు తొలగించాలని తండావాసులు కోరుతున్నారు. - డోర్నకల్

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: నవీన్, పంచాయతీ కార్యదర్శి
ఫోన్‌నంబర్: 80990 30286

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మరిపెడ: విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడ లోని మహాత్మ గాంధీ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల గదులు, భోజనశాల, రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రం గా ఉంచాలని సూచించారు.

ముస్లింల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ముస్లింల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు సీతారాంపురం మజీద్-ఏ-రహమానీయా సదర్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయల ఐక్యత సమ్మేళనం స్థానిక ఇండోర్ స్టేడియంలో బుధవారం నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎంబీటీ రాష్ట్ర అధ్యక్షుడు అం జతుల్లాఖాన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద ర్‌రెడ్డి, నాయకులు నరేష్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, రఘు వీరారెడ్డి పాల్గొన్నారు.


పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

దేశభక్తి పెంపొందించడానికే ‘హర్ ఘర్ తిరంగా’


డోర్నకల్‌లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ..


గూడూరు బస్టాండ్ సెంటర్‌లో..

డోర్నకల్: బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ నుంచి గాంధీ సెంటర్ వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షుడు గణేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు దేవానాయక్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కొని ప్రతీ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవే యాలని బీజేపీ నాయకులు రాచకొండ కొముర య్యగౌడ్, మేరెడ్డి సురేందర్ అన్నారు. మండల కేం ద్రంలో బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్య క్షుడు గుండెబోయిన మల్లేష్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్పూరు వెంకన్న, మేరుగు మల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: దేశ ప్రజలల్లో దేశభక్తి పెంపొందిం చడం కోసమే హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహిస్తు న్నట్లు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం సాయి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుండగాని భరత్, మహేష్, పూర్ణచందర్‌రెడ్డి, కొమ్ము శోభన్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు వృత్తి నైపుణ్య శిక్షణ

మహబూబాబాద్ అర్బన్: బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బీసీ నిరుద్యోగులకు వృ త్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎంపీవీ ప్రసాద్ బుధవారం తెలిపారు. అర్హులైన బీసీలు ఆన్‌లైన్‌లో ఈనెల 24లోగా సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లమా, ఇంటర్, ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన యువతకు హైదరాబాద్‌లో ఎల్జీ హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమి ద్వారా 100 మందికి నాన్ రెసిడెన్షియల్‌లో శిక్షణ అందిస్తార న్నారు. 90రోజులపాటు శిక్షణ కాలంలో రూ.4వేల స్కాలర్‌షిప్ ఇస్తారన్నారు. పూర్తి వివరాలకు 040-24071178 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఎంఈఓపై చర్య తీసుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: కొంతకాలంగా మానుకోట జిల్లా 8 మండలాలకు ఎం ఈఓగా విధులు నిర్వహిస్తున్న అధికారిపై చర్య తీసుకోవాలని లంబాడీ స్టూడెం ట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు శివవర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు విరు ద్ధంగా వ్యవహరిస్తున్న ఎంఈఓపై చర్య తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు తరుణ్ నాయక్, ఆదిత్యనాయక్, సాయిరామ్. తదితరులు పాల్గొన్నారు.